






మంగళవారం 16 సెప్టెంబర్ 2025 పేజీలు : 10


# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సంస్మరణ సభ

దుబ్బాక మండల కేంద్రంలో నీలకంఠ సంఘ భవనంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సంస్మరణ సభ సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.భాస్కర్ అధ్యక్షతన నిర్వహించారు.

# “స్వచ్ఛత ఉత్సవ్” కార్యక్రమాల విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య

సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత ఉత్సవ్ కార్యక్రమాలు

గ్రామాలలో, పట్టణాలలో పారిశుధ్య కార్యక్రమాల పై ప్రజలకు అవగాహన కల్పించడం పారిశుద్ధ సమస్య పరిష్కరించడమే స్వచ్ఛత ఉత్సవ్

స్వచ్ఛత హి సేవ 2025బిస్వచ్ఛత ఉత్సవ్ గోడపత్రికను ఆవిష్కరించిన కలెక్టర్



# సత్తా చూపని అధ్యక్షులు

గ్రూపుల గోలతో సతమతం -సొంతంగా కార్యక్రమాలు నిర్వహించని వైనం

స్థానిక ఎన్నికల్లో వీరి పాత్ర ఎంత







సిద్దిపేట, సెప్టెంబర్15(ప్రజాజ్యోతి):-

ఉద్యమాల పురిటి గడ్డగా పేరు గాంచిన సిద్దిపేట ప్రస్తుతం విచిత్రమైన రాజకీయ పరిస్థితులు ఎదుర్కొంటుంది. సిద్దిపేట లీడర్ అంటేనే రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు ఉండేది గతంలో. ప్రస్తుతం పరిస్థితులు ఇందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. మరీ ముఖ్యంగా ఆయా పార్టీల అధ్యక్షుల తీరు అయోమయానికి గురిచేస్తుంది. కాంగ్రెస్, బి జె పి, బి ఆర్ ఎస్ అన్ని పార్టీల అధ్యక్షులు సొంత ఇమేజ్ ను పెంచుకోవడం కానీ, పార్టీని మరింత బలోపేతం చేశారనే పేరును మాత్రం సంపాదించుకోలేక సతమతం అవుతున్నారు. జిల్లాలో ప్రధాన పార్టీల జిల్లా అధ్యక్షుల తీరుతో క్యాడర్లో కాసింత ఫైరింగ్ కనిపిస్తోంది. కలుపుకుపోవడం లేదని ఒక పార్టీ ,ఈ అధ్యక్షుడు మాకొద్దని ఇంకో పార్టీ, అధ్యక్షుడితో పనేముందనే రీతిలో ఇంకో పార్టీ లోని కేడారంతా భావిస్తుండటమే విచిత్రమైన పరిస్థితులకు కారణమని చెప్పొచ్చు. ముఖ్యంగా సిద్దిపేట నియోజకవర్గంలో అధ్యక్షుల సత్తా ఎంత మాత్రం చూపలేకపోతున్నారన్నది బహిరంగ రహస్యమే. అధ్యక్షులను నియమించే వేళ ఎంతోమంది పదవి ఆశించడం అందులో ఎవరికో ఒక్కరికి అవకాశం దక్కడం కొద్దిరోజుల కోపతాపాల అనంతరం మళ్లీ కలిసిపోవడం అంతతా షరామములే. ఇప్పటివరకు సిద్దిపేట నియోజకవర్గంలోనూ ఇదే కొనసాగింది, అయితే ప్రస్తుత అధ్యక్షుల తీరు మూలంగా ఏ ఒక్క పార్టీ కూడా సంతృప్తిగా లేదని విషయం అందరికీ తెలిసిందే. సిద్దిపేట నియోజకవర్గం ప్రస్తుతం మూడు ప్రధాన పార్టీల మేలవింపుగా ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోఉండగా ,కేంద్రంలో బిజెపి , ఉండగా మరోవైపు బిఆర్ఎస్ పార్టీ తిరుగులేని క్యాడర్ కలిగి ఉన్నది. - మిగతా10లో

# ప్రతి విద్యార్థికి చదువు చాలా ముఖ్యం

**మహిళల, పిల్లల రక్షణకు పెద్దపీట**
**అవసరమైన మేరకు మాత్రమే సోషల్ మీడియా ఉపయోగించాలి**
**చదువుకునే సమయంలో చెడు ఆలోచనలకు తావియ్యకూడదు**
**సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి**
**ఏదైనా సమస్య ఉంటే మౌనం వేడి ధైర్యంగా ఫిర్యాదు చేయాలి**
**హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్**




**హుస్నాబాద్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):** ప్రతి విద్యార్థికి చదువు చాలా ముఖ్యమని హుస్నాబాద్ సిఐ కోంద్ర శ్రీనివాస్ అన్నారు. మహిళల, పిల్లల రక్షణకు నూతన చట్టాలు పెద్దపీట వేయడం జరుగుతుందని తెలిపారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజ్ లో విద్యార్థినిలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి హుస్నాబాద్ షీటీమ్ బృందం తోకలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థి దశ చాలా కీలకం మీ దశను మీరే మార్చుకునే అవకాశం మీ చేతుల్లో ఉందన్నారు. ఇష్టపడి చదివి ఉన్నత స్థానానికి వెళ్లాలన్నారు. సమయము దొరికినప్పుడల్లా మంచి మంచి మహానుభావుల చరిత్ర చదువుతూ ఉండాలని తెలిపారు. కుటుంబంలో ఒక మహిళా చదువుకుంటే ఆ కుటుంబం మొత్తం బాగుపడుతుందన్నారు. ఈ రోజులలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులను, విద్య నేర్పిన గురువులను గౌరవిస్తూ ఉండాలన్నారు. తలదించుకొని చదివి తలెత్తుకుని బతకాలన్నారు. సోషల్ మీడియా వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, వాట్సప్ ఇబ్బందులకు గురికావద్దని అవసరం మేరకే సోషల్ మీడియాను వాడుకోవాలన్నారు. ప్రతి విద్యార్థికి చదువు చాలా ముఖ్యం అన్నారు. ఎవరికన్నా ఏదైనా జరిగితే మనకెందుకులే అని నిర్లక్ష్యం నిర్లక్ష్యం చేయకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. ఉన్నతంగా చదువుకుని పై స్థాయికి వెళ్ళాలని ఒక మనిషికి రూపం ముఖ్యం కాదు గుణము, వ్యక్తిత్వం చాలా ముఖ్యం అన్నారు. ఇష్టపడి చదివి మంచి ర్యాంకు సాధించాలని, కుటుంబ సమస్యలను చదువుకు ముడి పెట్టవద్దన్నారు. ఉపాధ్యాయులు గురువులు అంటే భయం భక్తి ఉన్నవారు జీవితంలో వారు అనుకున్న గోల్డ్ సాధిస్తారన్నారు. ఉపాధ్యాయులు చెప్పింది శ్రద్ధగా వినడం చాలా ముఖ్యం, సైబర్ నేరాలు మన తప్పిదాల వల్లే జరుగుతున్నాయని గుర్తు తెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దన్నారు. మీరు కానీ మీకు తెలిసిన వారు కానీ, మీ బంధువులు కానీ, ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, సిద్దిపేట షీటీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ లలిత, అధ్యాపకులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం ఏఎస్ఐ సదయ్య, మహిళా కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రేగులపల్లి గ్రామంలో "కమ్యూనిటీ పోలీసింగ్"

**బెజ్జంకి సెప్టెంబర్15 (ప్రజాజ్యోతి):** బెజ్జంకి మండల ఎస్ఐ బోయిని సౌజన్య ఆధ్వర్యంలో రేగులపల్లి గ్రామంలో "కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం" సోమవారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సామాజిక సమస్యల పై అవగాహన కల్పిస్తూ, రోజువారి జీవనంలో ఎదురయ్యే నేరాలను నిరోధించడానికి అవసరమైన జాగ్రత్తలు తెలియజేశారు. ముఖ్యంగా దొంగతనాలు, సైబర్ క్రైమ్ లు, రోడ్డు ప్రమాదాలు, మైనర్లు ద్విచక్ర వాహనాల నడపడం వల్ల కలిగే నష్టాలను వాటి వల్ల ఏర్పడే ప్రమాదాలు, సమస్యలను వివరించారు. వాటిని నివారించేందుకు తీసుకోవలసిన చర్యల గురించి తెలిపారు. ప్రజలు జాగ్రత్తలు పాటించడం ద్వారా అనేక అనర్థాలు నివారించవచ్చని ఎస్ఐ బి.సౌజన్య అవగాహన కల్పించారు. సైబర్ నేరాల విషయంలో అనుమానాస్పద కాల్స్



మెసేజ్లు ,లింకులు నమ్మరాదని వ్యక్తిగత వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాలు నివారణలో భాగంగా సీటు బెల్టు, హెల్మెట్ తప్పక ధరించి ట్రాఫిక్ నియమ ఖచ్చితంగా పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రావుతో పాటు పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కోహెడ తాహశీల్దార్ కార్యాలయం ముట్టడి

**– పింఛన్ల పెంపు కోసం ఎమ్మార్పీఎస్, వీహెచ్పీఎస్ ధర్నా**



**కోహెడ, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** కోహెడ మండల తాహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ మంద మల్లేశం, వీహెచ్పీఎస్ జిల్లా నాయకులు చిట్యాల సంపత్ ఆధ్వర్యంలో మహాధర్నా చేపట్టారు. వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన పింఛన్ల పెంపు ఇప్పటివరకు అమలు కాలేదని నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వికలాంగులకు రూ.6000, వితంతువులకు రూ.4000 చొప్పున పింఛన్లు ఇవ్వాలని, కందిరాజి రెడ్డి, కొనవేని శ్రీనివాస్, ఉత్తునూరు శ్రీనివాస్, ఏసి రెడ్డి ధర్మయ్య, ఏ రాములు, సంపంగి పోచయ్య, అప్పీస రాజయ్య, బొడిగె బాలరాజ్, దేశిని మహేందర్, పాశం నరేందర్ రెడ్డి, వైద్యుల శ్యాం కుమార్, పిట్టవేణి చంద్రయ్య, బసవరాజ్ శంకర్, గాలిపెల్లి లింగం, తాడెం కనకయ్య, తాడెం సత్తయ్య, పొన్నాల భారతవ్వ, నరాల పద్మ, పొన్నాల రాజమణి, వేల్పుల మల్లవ్వ, గుంట లక్ష్మి, సూరి ఎల్లవ్వ, కాసింబి పెద్ద ఎత్తున వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తదితరులు పాల్గొన్నారు.

## శివ సేన యూత్ నూతన కమిటీ ఎన్నిక



**బెజ్జంకి సెప్టెంబర్ 15, (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని శివసేన యూత్ అసోసియేషన్ సభ్యులు, బెజ్జంకి శ్రీ లక్ష్మినరసింహ స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గుడి ఆవరణలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. యూత్ నూతన అధ్యక్షులుగా రొడ్డ చరణ్, ప్రధాన కార్యదర్శిగా గుబిరే హరిప్రకాష్, ఉపాధ్యక్షులుగా బోనగిరి బాబు, అంతటి రాకేష్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్ష, కార్యదర్శులు, ఉపాధ్యక్షులు ఎలిగే సతీష్, కౌడగాని తిరుపతి, మాశం సంపత్, గుబిరే అనిల్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## తోటపల్లిలో అత్యంత వైభవంగా శ్రీ వైష్ణవ కృష్ణాష్టమి ఉట్టి వేడుకలు





**బెజ్జంకి సెప్టెంబర్ 15, (ప్రజాజ్యోతి):** మండలంలోని తోటపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద సోమవారం రోజున శ్రీ వైష్ణవ కృష్ణాష్టమి (శ్రీ కృష్ణ జయంతి) సందర్భంగా నిర్వహించిన ఉట్టి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తాజా మాజీ సర్పంచ్ బోయినపల్లి నర్సింగ రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ నర్సింగ రావు, ఉత్సహంగా పాల్గొన్న చిన్నారులకు బహుమతులను అందజేశారు. ఆలయ అర్చకులు వెంకటరామారావు పంతులును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంబరి సతీష్, పోలవేణి రాములు, నల్లగొండ నర్సయ్య, ఉల్లి నరేష్, పుల్లూరి శ్రీధర్, గుండా మహేష్, నాగరాజు, శ్రవణ్, చిరంజీవి, అజయ్, యువకులు, మహిళలు, చిన్నారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# “స్వచ్ఛత ఉత్సవ్” కార్యక్రమాల విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య**

**సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత ఉత్సవ్ కార్యక్రమాలు**

**గ్రామాలలో, పట్టణాలలో పారిశుద్ధ్య కార్యక్రమాల పై ప్రజలకు అవగాహన కల్పించడం పారిశుద్ధ సమస్య పరిష్కరించడమే స్వచ్ఛత ఉత్సవ్**

**స్వచ్ఛత హి సేవ 2025బిస్వచ్ఛత ఉత్సవ్ గోడపత్రికను ఆవిష్కరించిన కలెక్టర్**




**సంగారెడ్డి , సెప్టెంబర్ 15 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలోని స్వచ్ఛత ఈ సేవ 20 25 లో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు స్వచ్ఛత ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న స్వచ్ఛత హి సేవ 2025 కార్యక్రమాన్ని సోమవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వచ్ఛత హి సేవ 2025బిస్వచ్ఛత ఉత్సవ్ గోడ పత్రికను ఆవిష్కరించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ు- స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమాల విజయవంతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జిల్లాలోని అన్ని గ్రామాలు పట్టణాలలో ప్రజలకు పారిశుధ్యం పై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడం వ్యర్థాల తొలగింపు స్వచ్ఛ శ్రామికుల సంక్షేమం పర్యావరణహితమైన పండుగల ను ప్రోత్సహించడం, పరిశుభ్రమైన గ్రామాలు, పరిశుభ్రమైన భారత్ అనే సంకల్పం నెరవేర్చడం లక్ష్యంగా స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా రూపొందించిన కార్యక్రమాలు ప్రతి గ్రామపంచాయతీలో తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. స్వచ్ఛ ఉత్సవ కార్యక్రమంలో భాగంగా మొదటగా స్వచ్ఛత లక్ష యూనిట్లు మ్యాపింగ్ కార్యక్రమం చేపట్టాలని ఇందులో జిల్లాలో పెద్ద మొత్తంలో పేర్కొన్న వ్యర్థాల ప్రదేశాలను గుర్తించి ఎస్ హెచ్ ఎస్ 2025 పోర్టల్ లో భౌగోళిక స్థానం గుర్తించడం ఫోటోలు ప్రగతి నివేదికలను అప్లోడ్ చేయడం గుర్తించిన ప్రదేశాలలో శాశ్వతంగా శుభ్రంగా ఉపయోగకరంగా మార్చేలా ఏర్పాటు చేయడం చేపట్టాలన్నారు. ఈ ఏడాది స్వచ్ఛ భారత్ మిషన్లో భాగంగా ప్రత్యేకంగా రూపొందించిన కార్యకలాపాలు జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు.1. స్వచ్ఛత లక్ష్య యూనిట్ల మ్యాపింగ్ జిల్లాలో పెద్ద మొత్తంలో పేరుకుపోయిన వ్యర్థాల ప్రదేశాలను గుర్తించి, 2025 పోర్టల్లో భౌగోళిక స్థానం, ముందుమీది-తరువాతి ఫొటోలు, ప్రగతి నివేదికలను అప్లోడ్ చేయాలి. ఈ ప్రదేశాలను శాశ్వతంగా శుభ్రంగా, ఉపయోగకరంగా మార్చాలి. 2. పాఠశాలలో ప్రభుత్వ కార్యాలయాలు హెల్త్ సబ్ సెంటర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పర్యాటక ప్రాంతాలు ప్రార్థన మందిరాలు ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు చేపట్టడం. 3. స్వచ్ఛ శ్రామికుల కోసం ఆరోగ్య శిబిరాలు నిర్వహించడంతోపాటు వారికి పిపిఏ కిట్లను పంపిణీ చేయడం వారికి సంబంధిత ప్రభుత్వ పథకాల లింకేజీలు అందించడం నిర్వహించాలి. 4. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువులతో పర్యావరణహిత పండుగలు జరిపేలా ప్రజలకు అవగాహన కల్పించడం, నదీ తీర ప్రాంతాల , చెరువు తీర ప్రాంతాలు శుభ్రత, స్వచ్ఛ బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించడం, గ్రామాలలో స్టీల్ బ్యాంకులు ఏర్పాటు చేయడం, ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువుల ప్రదర్శన నిర్వహించడం లాంటి కార్యక్రమాలు చేపట్టాలి. స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా గ్రామ సభలు నిర్వహించడం, ఇంటింటి ప్రచారం నిర్వహించడం, స్వచ్ఛత ర్యాలీలు నిర్వహించడం, సైకిల్ యాత్రలు, స్వచ్ఛత ప్రమాణస్వీకారం, విద్యార్థుల కోసం చిత్రలేఖనం ,వ్యాసరచన, నాటక పోటీలు నిర్వహించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించాలి. స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17వ తేదీన ప్రచారం ప్రారంభించడంతో గ్రామాలలో పెద్ద ఎత్తున శుభ్రత కార్యక్రమాలు ప్రారంభించడం చేయాలన్నారు. సెప్టెంబర్ 25వ తేదీన ఒకరోజు ఒక గంట శ్రమదానం ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించి ఈ డ్రైవ్ లో స్వచ్ఛ శ్రామికులను సన్మానించే కార్యక్రమం నిర్వహించాలన్నారు. జిల్లాలో ఈ స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమాలపై విస్తృతంగా ప్రచారం చేస్తే అందుకోసం అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు . జిల్లాలో ఈ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేసేందుకు పలు చర్యలు తీసుకుంటున్నారు. ఇంటింటి ప్రచారం, డిజిటల్ సోషల్ మీడియా ప్రచారం, స్థానిక భాషల్లో లోగోలు, బ్యానర్లు, క్రియేటివ్స్ వినియోగం జరుగుతుంది. 2025 వంటి హాష్ట్యాగ్లు సోషల్ మీడియాలో ఉపయోగిస్తారు. సంస్కృతిక సారధి కళాకారుల ద్వారా గ్రామస్థాయిలో చైతన్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మండలాలలో గ్రామాలలో జరుగుతున్న కార్యక్రమాల వివరాలు ఏ రోజుకు ఆ రోజు తప్పనిసరిగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి సాయంత్రం 5 గంటల లోపు నివేదికలు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ,చంద్రశేఖర్ ,మాధురి ,నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి , డి ఆర్ ఓ పద్మజారాణి , జిల్లా గ్రామీణభివృద్ధి అధికారులు ,పంచాయత్ రాజ్ అధికారులు ,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## మెదక్ సీసీఎస్ ఇన్స్పెక్టర్‌గా యం. కృష్ణమూర్తి బాధ్యతలు



**మెదక్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 15 :** మెదక్ సీసీఎస్ ఇన్స్పెక్టర్‌గా యం. కృష్ణమూర్తి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం, జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావుని మర్యాదపూర్వకంగా కలిసి, మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కృష్ణమూర్తి కి శుభాకాంక్షలు తెలియజేసారు.జిల్లా ఎస్పీ టాస్క్ ఫోర్స్ బాధ్యతలను కూడా సీసీఎస్ ఇన్స్పెక్టర్ కి ఇంచార్జ్‌గా అప్పగించారు. ఎస్పీ ఈ సందర్భంగా మాట్లాడుతూ, డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. అలాగే పేకాట, గాంబ్లింగ్ మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలను కఠినంగా అణచివేయాలని అన్నారు.

## ప్రజావాణికి 27 ఫిర్యాదులు



**సంగారెడ్డి , సెప్టెంబర్ 15 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ, అందిన ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను తెలియజేశారు. ఈ సందర్భంగా మొత్తం 27 ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదుదారులు తమ అర్జీలను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, డి.ఆర్.ఓ పద్మజ రాణి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సమర్పించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ, ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, నిర్దిష్ట కాలపరిమితి లోపల పరిష్కరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించడం ద్వారా ప్రజావాణి కార్యక్రమానికి ఉన్న ప్రాముఖ్యతను నిలబెట్టాలని సూచించారు. అలాగే, జిల్లా సంబంధిత సిఎం ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి, నిర్ధిష్ట గడువులోపల తక్షణమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచ హిందీ భాష దినోత్సవం

**సెప్టెంబర్ 14న హిందీ దివాస్ పేరిట**

**జాతీయ హిందీ భాషా దినోత్సవ నిర్వానా**



**కల్హే ర్. 15 సెప్టెంబర్ ప్రజా జ్యోతి** సంగారెడ్డి జల్లా లోని హిందీ దివాస్ సందర్భంగా ఈరోజు నారాయణఖేడ్ తాలూకాలోని బోధి పాఠశాలలో విద్యార్థులు వినూత్న ప్రదర్శన నిర్వహించారు ఇందులో పిల్లలందరూ హిందీ అనే అక్షరాలతో కూర్చొని వినూత్నంగా అబ్బురు పరిచే విధంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, సిబ్బంది విజయకుమార్,లక్ష్మణ్ సాగర్ హిందీ పండితులు ప్రకాష్ మరియు ఇక్బాల్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

# పకడ్బందీగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియ



రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి

**సంగారెడ్డి , సెప్టెంబర్ 15 , ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల పరిధిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) - 2026 ప్రక్రియను పకడ్బందీగా చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈఆర్ఓలతో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై సన్నాహక సమావేశం నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) నుండి ఆదేశాలు అందిన వెంటనే ఈ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని అన్ని జిల్లాలు తగిన ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఎలాంటి పొరపాట్లు, తప్పిదాలకు తావులేకుండా ఈ ప్రక్రియ జరగాలన్నారు. 2002 ఓటరు జాబితాను 2025 జాబితాతో సరిపోల్చుకోవాలని, ఎస్.ఐ.ఆర్ నిర్వహణలో భాగంగా సూపర్వైజర్లు, బి.ఎల్.ఓలకు ప్రత్యేక శిక్షణలు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు .2002లో ఉన్న నియోజకవర్గాల గ్రామాల వివరాలను, ప్రస్తుతం (2025) నియోజకవర్గాల వారీగా ఉన్న రెవెన్యూ గ్రామాల వివరాలతో సమన్వయం చేయాలని సూచించారు. మ్యాపింగ్‌ను పకడ్బందీగా పూర్తి చేయాలని, రెవెన్యూ మ్యాప్‌ను శుక్రవారం లోపు సమర్పించాలని కలెక్టర్, తహసిల్దార్లకు సూచనలు అందజేయబడ్డాయి. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ మాధురి, ఆర్డీవోలు పాండు, దేవుజ, కలెక్టరేట్ ఏఓ ఆంథోనీ, ఎన్నికల విభాగ పర్యవేక్షకులు విజయలక్ష్మి, వివిధ మండలాల తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# అందోలులో ఈ నెల 17న మహా రక్తదాన శిబిరం



-మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని జోగిపేట ఏరియా ఆసుపత్రిలో ఏర్పాట్లు

-మోడీ అభిమానులు, పార్టీ శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని బిజెపి శ్రేణుల పిలుపు

**అందోలు, సెప్టెంబర్15, (ప్రజా జ్యోతి):** ఈనెల 17 న దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆందోలులో మహా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు బిజెపి శ్రేణులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆందోలు నియోజకవర్గ కన్వీనర్ మఠం చంద్రశేఖర్ మాట్లాడుతూ.. దేశ ప్రధాని, భరతమాత ముద్దుబిడ్డ నరేంద్ర మోడీ 75 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈనెల 17న ఆ మహనీయుడి జన్మదిన వేడుకలు జోగిపేటలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మన ప్రధాని మోడీ దేశానికి గొప్ప సేవకుడు ఆయన జన్మదినాన్ని సేవాదినంగా.. మరొకరికి ప్రాణాలను అందించే రోజుగా.. జరుపుకోవాలని సంకల్పించి, జోగిపేట లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి యందు నియోజకవర్గ స్థాయిలో మహా రక్తదాన శిబిరాన్ని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏరియా ఆసుపత్రి వైద్యుల సహకారంతో జరుగుతున్న మహా రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయడానికి పార్టీ కార్యకర్తలు, మోడీ అభిమానులు మహా రక్త దాన శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొనాలన్నారు. సెప్టెంబర్ 17 భరతమాత ముద్దుబిడ్డ దేశ ప్రధాని మోడీ జన్మదిన వేడుక మాత్రమే కాకుండా యావత్తు తెలంగాణ ప్రాంతానికి ఈరోజు మరువలేని రోజు. నిజాం రజాకార్ల చెర నుండి విముక్తి పొందిన రోజు. తెలంగాణ సంకెళ్లు తెగిన సుదినం. వెట్టి చాకిరికి కాలం చెల్లిన రోజు. భారతావనిలో తెలంగాణ విలీనమైన రోజు. తెలంగాణ ప్రాంతమంతా అణువణువు స్వేచ్ఛా వాయువులు పీల్చిన రోజు. నిరంకుశ పాలనకు చరమగీతం పాడిన రోజు. సెప్టెంబర్ 17 తెలంగాణ స్వాతంత్రం పొందిన రోజు. మన తెలంగాణ స్వాతంత్రం పొందిన రోజు మరియు దేశ ప్రధాని పుట్టినరోజు ల మేలవింపుతో ఈ మహా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మన వంతు సేవా గుణాన్ని చాటుకోవడానికి, మరొకరి ప్రాణాలను నిలుపుటలో తోడ్పాటు అందించడానికి రక్తదానం చేయుటకు యువకులు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఆందోల్ నియోజకవర్గం పార్టీ కన్వీనర్ మఠం చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి నాయకులు శివచందర్, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి జిమ్మికులు ఆపండి....!



**సిర్గాపూర్ సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామ నాయకులు ఆదివారం నాడు బిఆర్ఎస్ పార్టీలో చేరికల్లో భాగంగా కడ్పల్ గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ బాసి రెడ్డి గారి సంజీవరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ గాల్ రెడ్డి గారి శ్రీనివాస్ రెడ్డి, గాల్ రెడ్డి కిష్టారెడ్డిలు ఇరువురు నాయకులు ఆదివారం నాడు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. వీరి చేరికలపై కడ్పల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు హన్మంతు ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ...ఈ నాయకులు బిఆర్ఎస్ ఆవిర్భవించిన నుండి ఈరోజు వరకు బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నారని, అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి చెప్పిన మార్గంలో నడుస్తూ ఎంపీ ఎలక్షన్లో భారతీయ జనతా పార్టీలోకి చేరి తిరిగి మరుసటి రోజు బిఆర్ఎస్ పార్టీలోకి చేరడం జరిగిందని, ఇప్పుడు కొత్తగా బిఆర్ఎస్ పార్టీలో చేరారని కండువా కప్పి ప్రచారాన్ని చేస్తున్న అంశంపై గ్రామ మండల ప్రజలు అందరూ హాస్య పరంగా మాట్లాడుకుంటున్నారని అన్నారు. ఇదంతా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి స్థానిక ఎన్నికల కోసమై ఇదంతా చేపడుతున్నారని కడ్పల్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు హన్మంతు అన్నారు. వారితో పాటు లొద్ద సాయిలు, బేతయ్య, రాంరెడ్డి, ఆనంద్ కుమార్, నారాయణ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆరోపించారు.

## దెబ్బతిన్న సీసీ రోడ్ల మరమ్మత్ పునరుద్ధరించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ (ప్రజాజ్యోతి) 15 సెప్టెంబర్ :** వర్షాలకు దెబ్బతిన్న మక్త భూపతిపూర్ బ్రిడ్జ్ సైడ్ డ్యామేజ్, మున్సిపాలిటీ పరిధిలో సిసి రోడ్లు పనులను తాత్కాలిక మరమ్మత్తుల ద్వారా పునరుద్ధరించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మక్త భూపతిపూర్ గ్రామంలో ఇరిగేషన్ చెరువు మరమ్మతు గురి అయిన చెరువును పరిశీలించారు. అనంతరం మెదక్ మున్సిపాలిటీ రైల్వే స్టేషన్ బ్యాక్ సైడ్ నాలుగో వార్డ్ లో వర్షాలు కారణంగా దెబ్బతిన్న సీసీ రోడ్లను పరిశీలించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలకు ముక్త భూపతిపూర్ గ్రామంలో పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించిన బ్రిడ్జి సైడ్ డామేజ్ మరమ్మత్తు పనులను , మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ వర్షాల కారణంగా డంప్ యార్డ్ వద్ద దెబ్బతిన్న ఈ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయ తీరాజ్ ఈ.ఈ నరసింహులు, మెదక్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, డి నితిన్, శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నా ఇష్టారాజ్యం నా మట్టి అక్రమ తందా ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో విలేకర్ పై బెదిరింపులు...

**పొలిటికల్ అధికారులతో ఫోన్ చేయించి బెదిరింపులకు పాల్పడుతున్న మట్టి మాఫియా దొందాదారులు**

**మట్టి మాఫియాలో ఆంజనేయులు అంటే పేరుమోంచిన వ్యక్తి ఏం చేస్తావో చెయ్ అంటూ?**



**మనోహరాబాద్, సెప్టెంబర్ 15 ( ప్రజా జ్యోతి )** నిత్యం అక్రమార్కులు ఇష్టారాజ్యంగా పట్టపగలే అధికారులే వత్తాసు పలుకుతూ తనదైన శైలిలో కింది స్థాయి అధికారులతో బేరాలు కొనసాగిస్తున్నారు. నిత్యం కూచారం నుంచి, జాతీయ రహదారి మీదుగా పుట్టగొడుగుల పరిశ్రమ వరకు కూచారం గ్రామానికి చెందిన ఆంజనేయులు అనే వ్యక్తి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమమా మట్టిదంద నిర్వహిస్తున్న నన్ను ఎవరు పట్టించుకుంటారో చూస్తాను అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నాడు. మనోహరాబాద్ తాసిల్దార్ ఆంజనేయులను అడగగా నాకేం తెలియదు అంటూ హితోపలికారం. రెవెన్యూ ఇన్స్పెక్టర్ దీక్షిత్ కి ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయకుండా ప్రభుత్వ ఉద్యోగ అయి ఉండి కూడా బాధ్యతలు మర్చిపోతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అక్రమ మట్టి దందా దారుడు ఆంజనేయులైన వారి టిప్పర్ లారీలను సీట్ చేయాలని కలకల్, కూచారం, గ్రామ ప్రజలు కోరుతున్నారు. నిత్యం ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వారికి ప్రోత్సహిస్తున్న అధికారులపై జిల్లా కలెక్టర్ కళ్ళు మూసుకొని వ్యవహరించకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఒక్కో టిప్పర్ లారీ మట్టి రేటు 4,500 నుంచి 5000 రూపాయల వరకు పలుకుతుంది పారిశ్రామిక ప్రాంతం కావడంతో అక్రమ మట్టి దందా దారులు ఇష్టారాజ్యంగా అక్రమ మట్టిని అమ్ముకుంటున్నారు. దీంతో పోల్చుకుంటే వాల్టా చట్టానికి గండి కొట్టి ప్రభుత్వ ఆదాయాన్ని మింగేస్తూ ఏం చెక్క కుబేరులు అవుతున్నారని పలువురు గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. అయినా కూడా అధికారులు ఎందుకు మౌనం పాటిస్తున్నారో వారికే తెలవాలని ప్రజల్లో సందేశాలు మొదలయ్యాయి.

# విద్యుత్ ఘాతంతో ఇద్దరి కార్మికుల పరిస్థితి విషమం

**పట్టణ సమీపంలోని సీతారాంపూర్ గేటు వద్ద ఘటన**

**విద్యుత్ కార్మికులను పరామర్శించిన ఆవుల రాజిరెడ్డి**



నర్సాపూర్ (ప్రజాజ్యోతి) విద్యుత్ మరమ్మత్తులు చేస్తుండగా విద్యుత్ ఘాతానికి గురై ఇద్దరీ కార్మికుల పరిస్థితి విషమంగా మారిన ఘటన సోమవారం నర్సాపూర్ పట్టణ సమీపంలోని సీతారాంపూర్ గేటు, అగ్నిమాపక కేంద్రం వద్ద చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. మెదక్ జిల్లా చిలిప్ చెడు మండలం గౌతపూర్ గన్యతాండ గ్రామపంచాయతీ ముల్లక్క చెరువు తండాకు చెందిన కేతావత్ అనిల్ (21) కౌడిపల్లి మండలం కొత్తచెరువు తాండకు చెందిన దేవసోత్ సంతోష్ (20) ప్రైవేట్ కాంట్రాక్టర్ వద్ద విద్యుత్ పనులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో నర్సాపూర్ సమీపంలోని అగ్నిమాపక కేంద్రం వద్ద విద్యుత్ మరమ్మతులు చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ఇరువురు విద్యుత్ ఘాతానికి గురై తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు హుటాహుటిన నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి పరిస్థితి విషమంగా ఉందని, మెరుగైన వైద్య చికిత్స కొరకు సంగారెడ్డి ఆసుపత్రికి తీసుకెళ్లాల్సిందిగా సూచించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆస్పత్రికి చేరుకుని ఇరువురిని పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందేలా అక్కడి వైద్యలతో మాట్లాడి అంబులెన్స్ సహాయంతో సంగారెడ్డికి తరలించారు

# ఉచిత హామీల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి..!
- వికలాంగులపై ఇంత చిన్న చూపా..!
- ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా




**దుబ్బాక ప్రతినిధి, సెప్టెంబర్15 , ( ప్రజా జ్యోతి)** రేవంత్ రెడ్డి ప్రభుత్వం వికలాంగులు పట్ల చిన్న చూపు చూడడం సబబు కాదని, ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లను వెంటనే పెంచాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి ( విహెచ్ పి ఎస్) దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ ముక్క పల్లి కనకరాజు అన్నారు. సోమవారం మండల ఇంచార్జ్ ఎండి షాదుల్ ఆధ్వర్యంలో దుబ్బాక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం తక్షణమే వికలాంగులకు రూ. 6,000 పెంచారని, అంతేకాకుండా వృద్ధులకు, వితంతువులకు, బీడీ కార్మికులకు రూ. 4000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్త వారికి కూడా పింఛన్ అమలు చేయాలని అన్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వమేనని.. చేతల ప్రభుత్వం కాదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఇచ్చిన ప్రకారం పింఛన్లను పెంచాలని వారన్నారు. అనంతరం తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొమ్మట జోగయ్య, నియోజకవర్గ ఇన్చార్జ్ ఇస్తారు గళ్ళ ఎల్లం, విహెచ్ పి ఎస్ నాయకులు గడ్డమీద లక్ష్మణ్, రమేష్, రాములు, ఆపిల్ బాబా, ప్రభాకర్, మద్దెల రమణ, శేఖర్, బండి లచ్చయ్య, దేవలక్ష్మి, పోశవ్వ, రాజవ్వ మల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

# చర్చి నిర్మాణ పనుల కొరకై లక్ష రూపాయల ఆర్థిక విరాళం

**సుప్రీంకోర్టు న్యాయవాది ముఖిమ్.**



**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని తొగరు పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సి.ఎస్.ఐ చర్చ్ నిర్మాణ పనుల కొరకై ఆదివారం ఇచ్చిన మాట ప్రకారం మన్ బీన్ ఫౌండేషన్ చైర్మన్ సుప్రీంకోర్టు న్యాయవాది ముకీమ్ సోమవారం చర్చి నిర్మాణ పనుల కొరకై తన వంతుగా ఇచ్చిన మాట ప్రకారం ఒక లక్ష రూపాయలు విరాళం అందజేశారు. వీరికి తోగర్ పల్లి చర్చి సంఘ పెద్దలు కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు.

# డయల్ 100 కు కాల్ చేస్తే వెంటనే స్పందించి బాధితుడు మరిచిపోయిన లాప్టాప్, బ్యాగ్ ను అందజేసిన గజ్వేల్ పోలీసులు

**ఆపద అత్యవసర సమయంలో డయల్ 100 సేవలు వినియోగించుకోవాలి**



**గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ గజ్వేల్ సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి)** డయల్ 100 కు కాల్ చేస్తే వెంటనే స్పందించి బాధితుడు మరిచిపోయిన లాప్టాప్, బ్యాగ్ ను అందజేసిన గజ్వేల్ పోలీసులు.హైదరాబాద్ సిటీకి చెందిన వ్యక్తి రాకేష్ కాంటినెంట్ హొటల్ లో తన యొక్క లాప్టాప్ ను మర్చిపోయాడు. కొంత దూరం వెళ్లిన తర్వాత అతడు తన ఒక లాప్టాప్ కాంటినెంట్ హొటల్లో పెట్టి మర్చిపోయానని తెలుసుకొని వెంటనే 100 డయల్ ద్వారా పోలీస్ వారికి సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న గజ్వేల్ బ్లూ కోల్ట్స్ సిబ్బంది నవీన్, రాజశేఖర్, హెడ్ కానిస్టేబుల్ జగన్ మోహన్ రెడ్డి వెంటనే కాంటినెంటల్ కు హొటల్ చేరుకొని అక్కడ ఉన్న తన యొక్క లాప్టాప్ ను స్వాధీన పరుచుకొని పోలీస్ స్టేషన్ కి వచ్చారు.లాప్టాప్ పోగొట్టుకున్న వ్యక్తి రాకేష్ పోలీస్ స్టేషన్ కి వచ్చి తన లాప్టాప్ ను ఇన్స్పెక్టర్ రవికుమార్ చేతుల మీదుగా అతనికి ఇవ్వడం జరిగినది. ఇన్స్పెక్టర్ రవికుమార్ 100 డైల్ కి త్వరగా స్పందించి అక్కడికి చేరుకొని వారి విధులను సక్రమంగా నిర్వహించినందుకు నవీన్, రాజశేఖర్, హెడ్ కానిస్టేబుల్ జగన్ మోహన్ రెడ్డి లను అభినందించిన ఇన్స్పెక్టర్ రవికుమార్. హొటల్ లో మరిచిపోయిన విలువైన లాప్టాప్ ను డయల్ 100 కాల్ స్పందించి వెంటనే హొటల్ కి వెళ్లి తీసుకొని వచ్చి అప్పగించిన గజ్వేల్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన బాధితుడు రాకేష్.

# క్యాసారం రోడ్డు వెడల్పులో ఇళ్ళు కొల్పోయిన పెద కుటుంబాలకు ఇళ్ళు నిర్మించి ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్ కి డిబిఎఫ్ వినతి**

**గజ్వేల్ సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** ఇళ్ళు కొల్పోయిన పెద కుటుంబాలకు ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,జిల్లా అధ్యక్షులు శేఖర్ అన్నారు.గజ్వేల్ మున్సిపాలిటి పరిధిలోని క్యాసారం గ్రామంలో రోడ్డు వెడల్పులో ఇళ్ళు కొల్పోయిన నిరుపెదలకు ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని లేదా ముట్రాజ్ పల్లిలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లనైనా పర్మనెంట్ ఇళ్ళు ఇవ్వాలని సిద్ధిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు సొమవారం నాడు నిర్వాహించిన ప్రజావాణి లో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,జిల్లా అధ్యక్షులు శేఖర్ తో కలిసి కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా ఏగొండ స్వామి , శేఖర్ కలెక్టర్ దృష్టికి గత మూడు నాలుగు సంవత్సరాల క్రితం రోడ్డు వెడల్పులో ఇళ్ళు కొల్పోతే అదే గ్రామంలో ఇళ్ళు నిర్మించి ఇస్తామన్న అధికారులు పట్టించుకొకపోవడం వలన ముట్రాజ్ పల్లి డబల్ బెడ్ రూం లలో ఉంటున్నారని కలెక్టర్ కు వివరించారు.వీళ్ళు ఉంటున్న ఇళ్ళు వెరేవాళ్ళకు కేటాయించారని వెరే వాళ్ళు పది,పదిహేను రోజులకొకసారి వచ్చి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తిసుకెలుతే సమస్య పరిష్కారం కొసం పరిష్కరిస్తానన్నారు.



# పెన్షన్లు పెంచకుంటే ప్రభుత్వాన్ని గద్దె దించుతాం

**ప్రభుత్వం స్పందించకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తాం**

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పోసాన్ పల్లి రాజు**

**గజ్వేల్ సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** వికలాంగులు, వృద్ధులు, వితంతువులు,ఒంటరి మహిళలు,బీడీ కార్మికులు చేతివృత్తుదారుల ఆసరా పింఛన్దారుల పింఛన్ లు పెంచుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించకుంటే పెన్షన్ దారులతో పోరాటాన్ని ఉధృతం చేస్తాం అని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పోసాన్ పల్లి రాజు అన్నారు. సోమవారం వికలాంగులు, వృద్ధులు, వితంతువులు,ఒంటరి మహిళలు,బీడీ కార్మికులు చేతివృత్తుదారుల ఆసరా పింఛన్దారుల పింఛన్లు పెంచాలని రాష్ట్రవ్యాప్తంగా తహసిల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్,హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో జగదేవపూర్ మండల తాహసిల్దార్ కార్యాలయా ముట్టడి విజయవంతంగా ముట్టడి జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పోసాన్ పల్లి రాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను మరిచి వికలాంగులను చేయూత పింఛన్దారులను మోసం చేస్తుందనన్నారు. మా ప్రభుత్వం రాగానే మొదటి నెల నుంచి 4016 ఉన్న వికలాంగుల పింఛను 6016 ఇస్తామని చేయూత పింఛన్ లు రూ.2016 నుండి 4016 కీ ఇస్తామని చెప్పి ఇప్పటికీ 20 నెలలు గడుస్తున్న పెన్షన్ పెంచలేదని వాపోయారు. గత రెండు నెలలుగా ప్రభుత్వం నిమ్మకు నీరు వచ్చినట్లుగా వ్యవహరిస్తుందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పెన్షన్లు పెంచకుంటే కొత్త పెన్షన్ ఇవ్వకుంటే అన్ని వర్గాలను కలుపుకొని రాబోయే ఎన్నికల్లో ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుదామని హెచ్చరించారు. జగదేవ్ పూర్ మండలంలో ఉన్న అన్ని గ్రామాల నుండి వికలాంగులు వృద్ధులు వితంతువులు బీడీ కార్మికులు చేతివృత్తుల కార్మికులు పెన్షన్లు తీసుకునే ప్రతి ఒక్కరు కొత్తగా పెన్షన్ల అప్లై చేసుకునే వారు భవిష్యత్తులో జరిగే పోరాటాల్లో పాల్గొనాలని ఈ వేదికగా పిలుపునిచ్చారు. అనంతరం జగదేవపూర్ తహశీల్దార్ కి వినత వినతిపత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలోవి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూమా దేవదానం మాదిగ జేపీసీ మండల అధ్యక్షులు మాసపాక యాదగిరి వి హెచ్ పి ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుండ్రు ఉప్పలయ్య ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు జంగని బాలకిషన్ ఉపాధ్యక్షులు క్రయ్య ఎం ఎస్ పి గడ్డం వెంకటేష్ ఎమ్మార్పీఎస్ వట్టిపల్లి గ్రామ అధ్యక్షులు కుమార్ తిగుల ఆంజనేయులు విహెచ్పిఎస్ మండల బాలకిషన్ పోసాన్ పల్లి రమేశ్, పోసాన్ పల్లి కిష్టయ్య సాయిలు ఉపాధ్యక్షులుకడప కుమార్ తిగున్నసాపూర్ గ్రామ అధ్యక్షులు మాసపక నరసింహులు జేపీసీ ఉపాధ్యక్షులు యాదగిరి వృద్ధులు వితంతువులు వికలాగులు ఒంటరి మహిళలు బీడీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




# పద్మాశాలి యువజన సంఘం అధ్యక్షులుగా రామకృష్ణ

**గజ్వేల్ సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** జగదేవపూర్ పద్మాశాలి యువజన మండల అధ్యక్షుడిగా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన వీరబత్తిని రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం జగదేవపూర్ మండల కేంద్రంలో పద్మాశాలి సంఘం మండల అధ్యక్షుడు యర్రగుంట్ల వేణు గోపాల్ ఆధ్వర్యంలో యువజన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మాశాలిలు ఆర్థికంగా, రాజకీయంగా రాణించాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో సభ్యులు శ్రీశైలం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## జానపద కళోత్సవంలో మెరిసిన పిన్నింటి రత్నం

**అయినాపూర్ గ్రామము గర్వకారణం.**

**పిన్నింటి రత్నానికి కళా రత్నం అవార్డు**

**కొమురవెల్లి సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం



భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో, శివతేజ జానపద సాంస్కృతిక కళా సంస్థ సౌజన్యంతో జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జానపద కళోత్సవాల్లో కొమురవెల్లి మండలం, అయినాపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ సాంస్కృతిక సారధి, కవి-గాయకులు పిన్నింటి రత్నంకు పిల్లిట్ల యాదగిరి స్మారక కళారత్న అవార్డు ప్రధానోత్సవం చేశారు. సాంస్కృతిక సారధి విభాగంలో ఈ అవార్డును అందుకోవడం పట్ల రత్నం ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి ఏడాది వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారిని గుర్తించి అవార్డులు అందజేయడం ప్రశంసనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివతేజ జానపద సాంస్కృతిక కళా సంస్థ అధ్యక్షులు పి. ఉమాపతి, సామాజిక వేత్త సాధిక్ అలీ, జేరిపోతుల పరుశురాం, నక్క సురేష్, జి. కృష్ణ, గట్టగల్ల సంజీవ, గజవెల్లి ప్రతాప్, గడ్డం రాజు, గజవెల్లి శివాజీ, గజవెల్లి రాజశేఖర్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు. ఈ అవార్డు రావడం పట్ల జిల్లా కవులు, కళాకారులు, సాహితీవేత్తలు హర్షం వ్యక్తం చేశారు.

## వెరిటాస్ సైనిక్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి

**యూఎస్ఎఫ్ఐ డిమాండ్**



**సిద్దిపేట, సెప్టెంబర్ 15, (ప్రజాజ్యోతి) :** అర్హతలేని ఉపాధ్యాయులను నియమించిన ములుగు మండలం లోని వెరిటాస్ సైనిక్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గుడికందుల రవి డిమాండ్ చేశారు. సిద్దిపేట ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి కి వెరిటాస్ సైనిక్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని యూఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కమిటీ వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పాల్సిన గురువే అఘాయిత్యానికి పాల్పడటం ఉపాధ్యాయ వృత్తికే అవమానమని రవి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి నీచకృత్యాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, సంఘటనలో ఉపాధ్యాయుడితో పాటు యాజమాన్యం పాత్ర కూడా ఉన్నందున పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారులు స్పందించకపోవడం బాధాకరమని, ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు హేమంత్, మణికంఠ, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సంస్మరణ సభ

- పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న మతోన్మాదులు
- సిపిఎం పార్టీ సిద్ధిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి




**దుబ్బాక ప్రతినిధి , సెప్టెంబర్ 15 ( ప్రజా జ్యోతి)** దుబ్బాక మండల కేంద్రంలో నీలకంఠ సంఘ భవనంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సంస్మరణ సభ సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.భాస్కర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యాతిథిగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ ... నాడు భూమికోసం భుక్తి, కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం,దున్నేవానికే భూమి కావాలని దొరలు,భూస్వాములు, రజాకర్ల దోపిడీ పీడనకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు.వెట్టి చాకిరికి వ్యతిరేకంగా ప్రజలందరినీ ఎర్రజెండా నాయకత్వంలో కుల మతాలకతీతంగా పోరాటాలు నిర్వహించి ఈ ప్రాంతంలో 10 లక్షల ఎకరాల భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టులదని అన్నారు.ఆ పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ సభ్యులు 4 వేల మంది ప్రాణాలు అర్పించారని ఈ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని తెలిపారు.ఈ పోరాటంతో ఏమాత్రం సంబంధం లేని మతోన్మాదులు చరిత్రను వక్రీకరించడం దుర్మార్గం అన్నారు.ఆనాడు జరిగిన పోరాటాన్ని మతాల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించడం,దీనిని ప్రజలు,చరిత్ర క్షమించదని మతోన్మాదులను హెచ్చరించారు. సమాజంలో దోపిడీకి గురవుతున్న కష్టజీవులకు అండగా ఉండేది ఎర్రజెండా మాత్రమేనని ప్రపంచ చరిత్రలో ఏ దేశంలో కానీ కష్టజీవుల పక్షాన నిలిచింది అనేక దేశాలలో విముక్తి చేసింది ఎర్రజెండా మాత్రమేనని అన్నారు. ప్రజా సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్నది కమ్యూనిస్టులేనని అన్నారు.ఆనాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూపంపకం ముఖ్యమైనదని, దున్నవానికే భూమి కావాలని ఆనాడు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఎర్రజెండా నాయకత్వానా పోరాటం జరిగిందన్నారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అప్పగిస్తూ నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించకుండా మోసం చేస్తుందన్నారు.ప్రజల నుండి జిఎస్టి పేరుతో ఆర్థిక దోపిడీకి పాల్పడుతు కార్పొరేట్ ధనవంతులకు లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేస్తూ దుర్మార్గంగా వ్యవహరిస్తుందని ఇక్కడ కూడా అదే తరహాలో ప్రజలు తిరుగుబాటు చేయక తప్పదని కేంద్ర బీజేపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటున్న కాంగ్రెస్,రైతు పక్షపాతినని చెప్పుకుంటున్న రైతులు సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. రైతాంగానికి యూరియా అందించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు .గోపాలస్వామి, దుబ్బాక మండల కార్యదర్శి %ూ%. నవీన, దుబ్బాక టౌన్ కార్యదర్శి కొంపల్లి భాస్కర్, మీరుదొడ్డి,,అక్బర్ పేట భూంపల్లి మండలాల కార్యదర్శులు అంజయ్య,ఎల్లయ్య, నాయకులు సాదిక్, శ్రీనివాస్, దినేష్, నర్సింలు, సాజిద్, దేవయ్య, రాజు, లక్ష్మినారాయణ, ఎల్లారమం రవి,ప్రశాంత్, సమియోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు ఆఫీసర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలి

కమిషనర్ అశ్రిత్ కుమార్



**సిద్దిపేట, సెప్టెంబర్ 15, (ప్రజాజ్యోతి) :** పట్టణ ప్రజలకు అన్ని మున్సిపల్ సేవలు సమయానికి అందుబాటులో ఉండేలా వార్డు ఆఫీసర్లు నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఉండాలని కమిషనర్ అశ్రిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం అన్ని విభాగాల ఉన్నతాధికారులు మరియు వార్డు ఆఫీసర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన సూచనలు జారీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడా పారిశుద్ధ్య లోపం లేకుండా పరిశుభ్రతను కాపాడాలని, ఉదయాన్నే కార్మికుల హాజరు అనంతరం వార్డు ఆఫీసర్లు స్వయంగా పర్యటించి పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా పిచ్చి గడ్డి, చీదు, రోడ్లపైకి వచ్చిన ఇసుక తొలగింపునకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటింటికీ చెత్త సేకరణ సమయంలో చెత్త వాహనాలకు అందజేస్తున్న రికార్డులు పరిశీలించాలని, ఎక్కడా బ్లాక్ స్పాట్ ఉండకూడదని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసినవారిని గుర్తించి అవగాహన కల్పించి జరిమానాలు విధించాలని తెలిపారు.అలాగే, వార్డులలో పర్యటించే సమయంలో మున్సిపల్ సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కరించాలన్నారు. విద్యుత్ దీపాలు, మంచినీటి సరఫరా, పన్నుల వసూలు, ట్రేడ్ లైసెన్స్ లాంటి విషయాలలో వార్డు ఆఫీసర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పట్టణ ప్రజలు కూడా ఇల్లు, నీటి పన్నులు సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. వర్షాకాలం దృష్ట్యా హెడ్‌క్వార్టర్స్ వదిలి వెళ్లేటప్పుడు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని, శిథిలావస్థలో ఉన్న గృహాలను గుర్తించి నివాసులను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని సూచించారు. నీరు నిలిచిన ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేయాలని, ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించాలని, దోమల లార్వా పెరుగుదలను నివారించే చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. రాబోయే బతుకమ్మ పండగ సందర్భంగా నిమజ్జనం జరిగే చెరువులు, కుంటల వద్ద ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కమిషనర్ ఆదేశించారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టవద్దని, తప్పనిసరిగా నియమ నిబంధనలకు అనుగుణంగా అనుమతులు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రేరణ , శ్రీనివాస్ , వెంకట్ రావు , శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ ఆత్మ భాష హిందీ




**చిన్నకోడూరు సెప్టెంబర్, 15 (ప్రజా జ్యోతి):** స్వాతంత్ర్య సమరంలో ముఖ్య పాత్ర పోషించిన మన జాతీయ భాష హిందీ నేర్చుకోవడం వల్ల ఉన్నత విద్య,ఉద్యోగ అవకాశాల్లో మంచి విజయం సాధించవచ్చునని ప్రధానోపాధ్యాయురాలు కోట జ్యోతి అన్నారు. మండలంలం పరిధి అనంతసాగర్ గ్రామ ఉన్నత పాఠశాలలో సోమ వారం హిందీ దివస్ ఘనంగా నిర్వహించారు. హిందీ ఉపాధ్యాయులు భైతి దుర్గయ్య విద్యార్థులకు పద్య పఠనం, నాటకం, సూక్తుల ప్రదర్శన , చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు నిర్వహించారు.ఎక్కువ పద్యాలు చదివిన విద్యార్థులకు" కవితా శ్రీ "అను పురస్కారం బహుకరించారు. హిందీ దివాస్ సందర్భంగా తమ ఇంటి వద్ద హిందీ పేడ్ (మొక్కలు ) నాటిన ఏడవ తరగతి విద్యార్థినులు రవిత్రేయని, అక్షర లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీదేవి, సమ్మయ్య, కవిత, నరేష్, దుర్గయ్య, పర్శరాములు, రమణ పాల్గొన్నారు.


## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**కొండపాక, సెప్టెంబరు 15 ....ప్రజా జ్యోతి....** కొండపాక మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏ ఈ సత్యం తెలిపారు.బందారం, దుద్దెడ సబ్ స్టేషన్ ల పరిధిలోని బందారం, అంకిరెడ్డిపల్లి , కొండపాక, జప్తి నాచారం, దమ్మకపల్లి, దర్గా గ్రామాల్లో ఉదయం 10 గంటల నుంచి ఒంటిగంట వరకు విద్యుత్ నిలిపివేయబడుతుందని తెలిపారు వినియోగదారుల సహకరించాలని కోరారు.

## బాధిత కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

- మాజీ కౌన్సిలర్ గోనెపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి



**దుబ్బాక ప్రతినిధి, సెప్టెంబర్ 15 ,(ప్రజా జ్యోతి)** ముఖ్యమంత్రి సహాయ నిధి బాధిత కుటుంబాలకు ఒక వరం లాంటిదని, ముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మాజీ కౌన్సిలర్ గోనెపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి అన్నారు. సోమవారం రోజున దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చెల్లాపూర్ వార్డులో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు బాధితుడు కొండే అంజయ్యకు సీఎంఆర్ఎఫ్ కు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్క నిరుపేద సిఎంఆర్ఎఫ్ సహాయ నిధిని వినియోగించుకోవాలని సూచించారు. బాధిత కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొండే దేవీ రెడ్డి బొగ్గు రాములు ఆకుల అంజి తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి మండల అధ్యక్షులుగా ఎర్రగుంట వేణుగోపాల్ ఎన్నిక



**గజ్వేల్ సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి)** పద్మశాలి జగదేవ్ పూర్ మండల అధ్యక్షులుగా ఎర్రగుంట వేణుగోపాల్ ఎన్నిక. సోమవారం తెలంగాణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ ఆదేశానుసారం జగదేవపూర్ మండల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. జగదేవపూర్ మండల కేంద్రంలోని మార్కండేయ ఫంక్షన్ హాల్ లో మండల పద్మశాలి సంఘం అధ్యక్షులుగా ఎర్రగుంట వేణుగోపాల్ ఎన్నిక ను రాష్ట్ర కార్యదర్శి ఎర్రగుంట శ్రీనివాసు ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. మండల ఉపాధ్యక్షుడిగా చంద్రమౌళి కార్యదర్శి మంత్రి జెయరాములు సహాయ కార్యదర్శులు తలకొక్కుల సత్యనారాయణ ఎన్నికయ్యారన్నారు. ఈ సందర్భంగా పద్మశాలి మండల అధ్యక్షులు ఎర్రగుంట వేణు మాట్లాడుతూ... తనపై నమ్మకం నుంచి సంఘం పద్మశాలి సంఘం నాయకులు ఎన్నుకున్నందుకు పద్మశాలిల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా ప్రతి మండలానికి పద్మశాలి సంఘం ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలిలు ఏకమై తమ హక్కుల సాధనకై ప్రతి ఒక్క పద్మశాలి కృషి చేయాలని అన్నారు.తమని ఎన్నుకున్నందుకు ప్రతి పద్మశాలి కష్టసుఖాలలో తను తోడై ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పేర్ల సత్తయ్య కందుల బాల్ రాజు డాక్టర్ లక్ష్మణ్ పేర్లే నరసింహులు దండే కిష్టయ్య పేర్ల లక్ష్మీనారాయణ బడెంగుల బాల్ నర్సయ్య నారా వేణుగోపాల్ హనుమల్ల సిద్దులు ఎస్. బిక్షపతి డి యాదగిరి చిలుముల మధు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**గజ్వేల్ సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** జగదేవపూర్ మండల పరిధిలోని పలుగు గడ్డ గ్రామానికి చెందిన నర్ర బాల్ రాజు వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం విదితమే. సోమవారం గ్రామ యువకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబానికి రూ.5,000/- లు ఆర్థిక సాయం అందజేశారు. వారితో పాటు నర్ర ఇస్తారి, రామచంద్రం, ఎల్లేష్, కనకయ్య, బాల్ రాజు, వెంకటేష్, బాలయ్య, రాజు, నర్సింలు, కరుణాకర్, కృష్ణ, నర్సింలు, గణేష్, మల్లేష్, కర్ణకర్, గణేష్, కనకయ్య, సుధాకర్, లక్ష్మణ్, పాండు, నర్సింలు, రామచంద్రం, శ్రీను, ఉప్పలయ్య, పరశు రాములు, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.ల

# కమ్యూనిస్టు అమరుల రక్తతర్పణంతోనే తెలంగాణకు విముక్తి




సీపీఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్




బెజ్జంకి సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టు అమరుల రక్తతర్పణంతోనే నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణకు విముక్తి కలిగిందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకట్ రెడ్డి, మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ అన్నారు. సెప్టెంబర్ 11వ తేది నుండి 17వ తేది వరకు జరిగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 77వ వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి సీపీఐ మండల శాఖ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకట రెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర వహించింది కమ్యూనిస్టులేనని, బద్దం ఎల్లారెడ్డి, అనభేరి ప్రభాకర్ రావు, రావి నారాయణ రావు, ముఖ్దుమ్ మోహినొద్దిన్, ఆరుట్ల రామచంద్రారెడ్డి, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య తదితర అమరుల పోరాటంతో సాయుధ రైతాంగ పోరాటానికి బీజం పడిందని వారు అన్నారు. సుమారు పది లక్షల మంది భూమి లేని నిరు పేదలకు భూమిని పంచి పెట్టారని, 3000 గ్రామాలకు నిజాం రాచరిక పాలన నుండి విముక్తి చేయించారన్నారు. సీపీఐ పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతుందని, పేదవారికి అండగా ఎర్రజెండా ఉంటుందని తెలిపారు. అమరులను స్మరించుకుంటూ వారి పోరాటస్ఫూర్తితో సమాజంలో జరుగుతున్న దోపిడీలపై నిరంతరం యువ కమ్యూనిస్టులు, కార్యకర్తలు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి సంగెం మధు, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతర వేణి మహేష్, సిపిఐ గ్రామ కార్యదర్శి కల్లూరి బాలమల్లు, బాబు, మహేష్, చరణ్, రాములు, రమేష్, చంద్రయ్య, ప్రభాకర్, మహేందర్, నర్సయ్య, శివకృష్ణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్లకు శిక్షణ

-సిడిపిఓ ఎల్లయ్య



**దుబ్బాక, సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి):** ఆరేళ్లలోపు చిన్నారులకు ప్రీ స్కూల్ విద్యను అందించడానికి అంగన్వాడి టీచర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని సీడీపీఓ ఎల్లయ్య అన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా 0-6 సంవత్సరాల పిల్లలకు పోషకాహారంతో పాటు, 3-6 సంవత్సరాల పిల్లలకు ప్రీ స్కూల్ విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఈ మేరకు సోమవారం గతంలో అంగన్వాడి సూపర్ వైజర్లకు శిక్షణ ఇవ్వగా, నేటి నుండి మాస్టర్ ట్రైనర్స్ ద్వారా మూడు రోజులపాటు దుబ్బాక ప్రాజెక్టు పరిధిలోని 207 మంది అంగన్వాడి టీచర్లకు శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. కావున ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని అంగన్వాడి స్థాయిలో అమలు చేసే పోషకాహారం పంపిణీ, ప్రీ స్కూల్ విద్యను జయప్రదం చేయాలని వారు సూచించారు.

## సమాజంలో గురువుల పాత్ర ఎనలేనిది

– ఉత్తమ'రెడ్డి' ఉపాధ్యాయులకు సన్మానం





**సిద్దిపేట, సెప్టెంబర్15(ప్రజాజ్యోతి):–** విద్యార్థులు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడాలంటే గురువుల పాత్ర కీలకంగా ఉంటుందని రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు వంగ తిరుమలరెడ్డి అన్నారు. సోమవారం నాడు స్థానిక రంగదాంపల్లి పరిధిలోని రెడ్డి సంక్షేమ సంఘంలో జిల్లా ఉత్తమ విద్యాధికారిగా ఎన్నికైన జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, అదే విధంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన రెడ్డి ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు తిరుమల రెడ్డి, వైద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి లు మాట్లాడుతూ అత్యుత్తమంగా విద్యార్థులకు ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను అభినందించడం సంతోషంగా ఉందని అన్నారు. గురువులు తమ పాత్రను సమర్థవంతంగా నిర్వహించినప్పుడే భావి భవిత పౌరులుగా శిష్యులు ఎదుగుతారని అన్నారు. విద్యార్థులకు అండగా ఉంటూ ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తూ రెడ్డి సంఘం ఇటువంటి కార్యక్రమంలో ముందు వరుసలో ఉండడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం ప్రధాన కార్యదర్శి సద్ది నాగరాజు రెడ్డి,ఆర్థిక ప్రధాన కార్యదర్శి అంకిల్ల వెంకటేశ్వర రెడ్డి, రెడ్డి సంఘం ఉపాధ్యక్షులు నర రామచంద్రారెడ్డి మరియు రెడ్డి సంక్షేమ సంఘము సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతులను సత్వరంగా పరిష్కరించాలి

కలెక్టర్ హైమావతి



**సిద్దిపేట, సెప్టెంబర్ 15,(ప్రజాజ్యోతి) :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సత్వర పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్‌లతో కలిసి ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వస్తారని, అందువల్ల ప్రతి ఫిర్యాదును జాగ్రత్తగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా వచ్చిన ప్రజల నుండి మొత్తం 152 దరఖాస్తులు స్వీకరించినట్లు ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే చేయాలి



వితంతులకు వృద్ధాప్యకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 4వేల రూపాయల పెన్షన్ అందజేయాలి

వికలాంగులకు 6 వేల రూపాయల పెన్షన్లు అందించాలి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఎలక్షన్ లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

-ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి

**రాయపోల్ సెప్టెంబర్ 15ప్రజా జ్యోతి** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు 6 వేలు, వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ, బీడీ కార్మికులు, గీత, నేత కార్మికులు, ఇతర పెన్షన్ దారులకు 4 వేలు పెన్షన్ వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాయపోల్ మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రం తహసిల్దార్ కార్యాలయం ముందు పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ అనేక హామీలను ఇచ్చిందని, ఆ హామీలలో పెన్షన్ ఒకటన్నారు. ప్రస్తుతం ఉన్న వికలాంగులకు 4016, వృద్ధాప్య, వితంతు, ఇతర పెన్షన్ 2016 ఉండగా వాటిని మేము అధికారంలోకి వస్తే 6 వేలు, 4 వేలు పెంచి ఇస్తామన్నారు. 2023 డిసెంబర్ 9 నుంచి ఈ పెంచిన పెన్షన్ అందజేస్తామని హామీ ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చి 22 నెలలు గడుస్తున్నా పెన్షన్ మాత్రం పెంచడం లేదన్నారు. కనీసం ఇప్పుడు అందించే పెన్షన్ కూడా సమయానికి నెల నెలకు లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం లేదన్నారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ తహసిల్దార్ కార్యాలయం ముట్టడించడం జరిగిందన్నారు. అనంతరం తహసిల్దార్ కృష్ణమోహన్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా వికలాంగుల సంఘం ఉపాధ్యక్షులు అరికెల సత్తయ్య, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు బందారం సంతోష్, ఎమ్మార్పీఎస్ కోశాధికారి కొన్నింటి లక్ష్మణ్, రాంసాగర్ ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు యాదగిరి, మసన్ పల్లి ప్రభాకర్, సంతోష్ రెడ్డి, ఇప్ప రాములు తదితరులు పాల్గొన్నారు. రాయపోల్ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు 6 వేలు, వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ, బీడీ కార్మికులు, గీత, నేత కార్మికులు, ఇతర పెన్షన్ దారులకు 4 వేలు పెన్షన్ వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాయపోల్ మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రం తహసిల్దార్ కార్యాలయం ముందు పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ అనేక హామీలను ఇచ్చిందని, ఆ హామీలలో పెన్షన్ ఒకటన్నారు. ప్రస్తుతం ఉన్న వికలాంగులకు 4016, వృద్ధాప్య, వితంతు, ఇతర పెన్షన్ 2016 ఉండగా వాటిని మేము అధికారంలోకి వస్తే 6 వేలు, 4 వేలు పెంచి ఇస్తామన్నారు. 2023 డిసెంబర్ 9 నుంచి ఈ పెంచిన పెన్షన్ అందజేస్తామని హామీ ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చి 22 నెలలు గడుస్తున్నా పెన్షన్ మాత్రం పెంచడం లేదన్నారు. కనీసం ఇప్పుడు అందించే పెన్షన్ కూడా సమయానికి నెల నెలకు లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం లేదన్నారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ తహసిల్దార్ కార్యాలయం ముట్టడించడం జరిగిందన్నారు. అనంతరం తహసిల్దార్ కృష్ణమోహన్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా వికలాంగుల సంఘం ఉపాధ్యక్షులు అరికెల సత్తయ్య, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు బందారం సంతోష్, ఎమ్మార్పీఎస్ కోశాధికారి కొన్నింటి లక్ష్మణ్, రాంసాగర్ ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు యాదగిరి, మసన్ పల్లి ప్రభాకర్, గల్వసంతోష్ రెడ్డి, ఇప్ప రాములు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు

**టోకెన్ లు తీసుకునేందుకూ పడిగాపులు**



**గజ్వేల్ సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** జగదేవపూర్ మండల కేంద్రంలో రైతులకు సరిపడా యూరియా అందించాలని కోరుతూ సోమవారం జాతీయ రహదారి పై రైతులు ధర్నాకు దిగారు. ఈ క్రమంలో రైతులు వేకువజామునే రైతు వేదిక వద్దకు చేరుకోగా యూరియా బస్తాలు, టోకెన్ లు ఇవ్వకపోవడం తో వివిధ గ్రామాలకు చెందిన రైతులుమూకుమ్మడిగా కలిసి గాంధీ విగ్రహం వద్ద రోడ్డుపై బైఠాయించి పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. రైతులకు బాసటగా నిలిచిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు బుద్ధ నాగరాజు కుమ్మరి కనకయ్య ఎక్బాల్ కొంపల్లి మహేష్ ధర్నా లో పాల్గొన్నారు. రైతులు సీఎం డౌన్ డౌన్ అంటూ ఆందోళన చేశారు.

## జై శ్రీమన్నారాయణ



వర్గల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు.... ఈరోజు సోమవారం వర్గల్ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవాలయంలో శ్రీ వైష్ణవనం శ్రీకృష్ణ జన్మాష్ట వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి ఉదయం ఆలయంలో ప్రాతకాలమున విష్ణు సహస్రనామ పారాయణం మరియు భగవద్గీత పారాయణం సదనంతరం బాలబోవ్ నివేదన మరియు సుదర్శన అవనం మరియు మూలవిరాట్ స్వామివారికి శత కలశాభిషేకం పంచామృత అనంతరం స్వామివారికి తులసి పుష్పార్చన తీర్థ ప్రసాద గోస్తి సాయంకాలం స్వామివారికి పల్లకి సేవ భాజా భజంత్రీల మధ్య కోలాటాల ఊరేగింపు ఘనంగా జరిగింది. పురోహితులలో మరియు డోలారోహణ కార్యక్రమంతో తీర్థ ప్రసాద గోష్టితో కార్యక్రమాల ముగింపు జరిగాయి.

## అరెస్టులతో పోరాటాన్ని అడ్డుకోలేరు




**బెజ్జంకి సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** అరెస్టులతో, నిర్భంధాలతో తమ సమస్యలపై న్యాయబద్దంగా చేస్తున్న పోరాటాన్ని అడ్డుకోలేరని ఆశా కార్యకర్తలు తెలిపారు. సోమవారం రోజున అంగన్వాడీ, ఏఎన్ఎమ్, ఆశా కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే క్రమంలో "చలో సిద్దిపేట" కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో, మండలానికి చెందిన పలువురు ఆశా కార్యకర్తలను బెజ్జంకి పోలీసులు అదుపులో తీసుకొని, స్థానిక పోలీసు స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అరెస్టులతో తమ పోరాటాలను ఆపలేరని, తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు పోరాటం ఆగదని తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో బి.భాగ్యలక్ష్మి, బి.వెంకటలక్ష్మి, టి.సౌమ్య, వి.రేణుక, కె.రజిత, టి. రజిని తదితరులు ఉన్నారు.

# సత్తా చూపని అధ్యక్షులు

-మొదటిపేజీ తరువాయి

అయినప్పటికీ ఈ మూడు పార్టీల్లోని ఏ ఒక్క అధ్యక్షుడు కూడా తన మార్క్ ను చూపలేకపోతున్నాడు. భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీలు తమ ప్రభావాన్ని చూపే స్థాయిలో క్యాడర్ ఉన్నప్పటికీ జిల్లా అధ్యక్షుడి మార్క్ మాత్రం ఎంత మాత్రం కనిపించడం లేదు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా తూముకుంట నర్సారెడ్డి, భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా బైరి శంకర్ ముదిరాజ్, బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా కొత్త ప్రభాకర్ రెడ్డిలు కొనసాగుతున్నప్పటికీ వారి మార్కు రాజకీయాన్ని సత్తాను చూపలేక చూపలేని వైనం పై "ప్రజా జ్యోతి" ప్రత్యేక కథనం

**భారత రాష్ట్ర సమితి(బి.ఆర్.ఎస్) ....**

తిరుగులేని నాయకత్వం, ఎనలేని క్యాడర్ బలమున్న పార్టీ బీ.ఆర్.ఎస్. పై పెచ్చు రాష్ట్రంలోని ఎదురులేని నాయకుడిగా పేరు ఉన్న మాస్ లీడర్ మాజీ మంత్రి హరీష్ రావు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం. అంతా బాగానే ఉన్నా జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న కొత్త ప్రభాకర్ రెడ్డి అధ్యక్షుడిగా తన మార్కును చూపలేకపోతున్నాడు అన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తం అవుతుంది. హరీష్ రావు సిద్దిపేట నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నందున ఇక తనతో పని ఏముందన్న అభిప్రాయం అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి మనసులో ఉందో, లేదంటే కొత్త ప్రభాకర్ రెడ్డితో మాకేం పని ఉంటుంది అనే భావనలో సిద్దిపేట బిఆర్ఎస్ కేడర్ ఉందో తెలియదు కానీ అధ్యక్షుడిగా కొత్త ప్రభాకర్ రెడ్డి మాత్రం తన సత్తాను చూపలేకపోయారన్నది మాత్రం ముమ్మాటికి నిజం. ప్రతిపక్ష పార్టీ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న కొత్త ప్రభాకర్ రెడ్డి జిల్లా కేంద్రమైన సిద్దిపేట నియోజకవర్గంలో ఒక్క కార్యక్రమాన్ని సొంతంగా కానీ, పార్టీ కార్యక్రమాలను కానీ ఊహించినంత గొప్పగా చేయడంలో మాత్రం ముమ్మాటికి విఫలం అయ్యారని చెప్పొచ్చు దుబ్బాక నియోజకవర్గం లో ఎమ్మెల్యేగా తన సత్తా చూపుతున్నా, సిద్దిపేట నియోజకవర్గంలో మాత్రం అంటి ముట్టనట్టుగానే ఉంటున్నాడు అన్నది కాదనలేని నిజం.రాష్ట్ర, కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు చేసే ప్రజావ్యతిరేక విధానాలకు అనుగుణంగా చేపట్టే ఏ కార్యక్రమంలో కూడా కొత్త ప్రభాకర్ రెడ్డి జిల్లా అధ్యక్షుడు హోదాలో సిద్దిపేట జిల్లా కేంద్రంలో పాల్గొనకపోవటం కూడా సత్తా చూపలేకపోతున్నాడనే అపవాదుకు కారణం కావచ్చు.

**కాంగ్రెస్ పార్టీ......**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఇక కాంగ్రెస్ కు పూర్వవైభవమే దక్కుతుందన్న భావన కేవలం ఊహాకు మాత్రమే పరిమితమైంది.కాంగ్రెస్ అధికారంలో వచ్చాక సిద్ధిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కొనసాగుతున్న తూముకుంట నర్సారెడ్డి తనదైన ముద్రను వేయలేకపోతున్నాడు. కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు తన మార్క్ చూపిన తూముకుంట నర్సారెడ్డి ప్రస్తుతం మాత్రం సత్తా చాటలేకపోతున్నాడు. గజ్వేల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా, కార్పొరేషన్ చైర్మన్ గా పనిచేసిన అనుభవం ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆనంతరం తన సత్తాను చూపలేకపోతున్నాడు. మరి ముఖ్యంగా సిద్ధిపేట నియోజకవర్గం పై తన ఫోకస్ ను పూర్తిగా మార్చుకున్నట్లు తెలుస్తోంది. సిద్దిపేట నియోజకవర్గంలో గ్రూప్ రాజకీయాల మూలంగా సైలెంట్ అయినట్లు తెలుస్తుంది. గజ్వేల్ నియోజకవర్గంలోనూ నర్సారెడ్డి కాంగ్రెస్ లోని ఓ వ్యక్తి మూలంగా ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో తనవారికి ఏ పనులు చేసుకోలేక పోతున్నాడు అనేది తన మిత్రుల వద్ద వాపోతున్నట్లు తెలుస్తుంది. సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గ్రూపుల గోలతో సతమతం అవుతుండడం, ఇతర ప్రాంతాల నాయకులు ఇక్కడ పెత్తనం చేస్తుండటంతో నర్సారెడ్డి కూడా తన కార్యక్రమాలను సిద్దిపేటలో నిర్వహించడమే మానేశాడు.ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ కార్యక్రమాలు చెప్పుకునేందుకు కూడా క్యాడర్ ను ఏకం చేసే పరిస్థితి లేకపోవడంతో మిన్నకుంటున్నట్లు తెలుస్తోంది.

**భారతీయ జనతా పార్టీ...**

పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించేందుకు గుండెకాయగా నిలిచిన సిద్దిపేటలో ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ సైతం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటుందని చెప్పొచ్చు. మెదక్ పార్లమెంట్ సభ్యులుగా మాధవనేని రఘునందన్ రావు గెలవడంలో సిద్దిపేట నియోజకవర్గం అత్యంత కీలక భూమిక పోషించింది. క్యాడర్ సైతం సమిష్టిగా పని చేయటం మూలంగానే, ప్రజలే మార్పు కోరుకున్నారో తెలియదు కాని సిద్దిపేట నియజకవర్గం బిజెపి జి లీడ్ ఇచ్చింది. ఎన్నికల అనంతరం పార్టీ అధ్యక్షుడిగా బైరి శంకర్ ముదిరాజ్ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి పార్టీలో సమిష్టితత్వం లోపించిందన్న అపవాదు మాత్రం వ్యక్తమవుతోంది. సొంతంగా కేడర్ ను నిర్మించుకోవాలన్న ఉద్దేశంతోనో, మరే కారణంతోనో తెలియదు కానీ పార్టీని నమ్ముకుని ఎన్నో ఏళ్లుగా ఉంటున్న సీనియర్లంతా ప్రస్తుతం అధ్యక్షుడి నాయకత్వంలో పనిచేసేందుకు సిద్ధంగా లేరన్న అభిప్రాయం మాత్రం బహిరంగంగానే వ్యక్తం చేస్తున్నారు. ఏకంగా ఓ గ్రూపు నాయకులంతా ఈ అధ్యక్షుడు మాకొద్దంటూ ఏకంగా రాష్ట్ర పార్టీ కార్యాలయంలోనే లొల్లి చేసే వరకు వెళ్లిందంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అధ్యక్షుడిగా కొనసాగుతున్న బైరి శంకర్ కలుపుకుపోవడం లేదని, ఫలితంగానే పార్టీకి తీవ్ర నష్టం కలుగుతుందని అభిప్రాయం సీనియర్ నాయకులు వ్యక్తం చేస్తున్నారు .పార్లమెంట్ ఎన్నికల్లో చూపిన సత్తాను కొనసాగించే అధ్యక్షుడి మార్గదర్శనం లేకుండా పోయిందని పలువురు వాపోతున్నారు. ఒక్క విషయం మాత్రం ఇక్కడ స్పష్టంగా కనిపిస్తుంది.. శంకర్ ముదిరాజ్ సిద్దిపేట నియోజకవర్గ వ్యక్తి అయినందున మరింత పట్టును పెంచుకునే పరిస్థితి పోయి గ్రూపు రాజకీయాల పరిస్థితి రావటం సగటు బి జెపి కార్యకర్తను కాసింత బాధ పెడుతున్న మాట వాస్తవం. ఏది ఏమైనా సిద్దిపేట నియోజకవర్గ పరిధికి వచ్చే సరికి అన్ని పార్టీల్లోనూ అధ్యక్షుల పరిస్థితి మరీ తీసికట్టుగా పరిస్థితి ఇలాగే కొనసాగితే రేపటి స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చూపించడంలో అధ్యక్షులు పాత్ర ఎంత, వారి ప్రమేయం ఎంత అనే అనే అభిప్రాయం అందరిలోనూ వ్యక్తం అవుతుంది .ఇప్పటికైనా పార్టీ అధ్యక్షులు, కేడర్ మధ్య సయోధ్య కుదిర్చితే తప్పా పార్టీలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం అయితే లేకపోలేదు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ పార్టీ సత్తా చాటితే భవిష్యత్ కూడా వారిదే ఉండబోతున్న తరుణంలో చూద్దాం ఆయా పార్టీలు అధ్యక్షులు, క్యాడర్ మధ్య ఎలా రాజీ కుదిర్చి సత్తా చూపుతారో.

## చట్టవిరుద్ధంగా ఉంటే.. 'ఎస్ఐఆర్'ను రద్దు చేస్తాం

**ఇంటర్నెట్ డెస్క్:** బిహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు ఎన్నికల కమిషన్ అనుసరించిన పద్ధతిలో ఏదైనా చట్టవిరుద్ధంగా కనిపిస్తే మొత్తం 'ఎస్ఐఆర్'ను రద్దు చేస్తామని సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌ను హెచ్చరించింది. అయితే రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణలో సరైన నిబంధనలను పాటించిందని భావిస్తున్నట్లు పేర్కొంది. బిహార్‌లో ఈసీ చేపట్టిన ఓటరు జాబితా సర్వేకు వ్యతిరేకంగా దాఖలైన వ్యాజ్యాన్ని విచారించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం ఈ విషయంపై తాము అసంపూర్తి అభిప్రాయాలు వెల్లడించలేమని..అక్టోబర్ 7న తుది వాదనలు విన్న తర్వాత తీర్పును వెలువరిస్తామని అత్యున్నత న్యాయస్తానం స్పష్టం చేసింది. బిహార్ సమగ్ర ప్రత్యేక సవరణలో ఆధార్‌ను కూడా కచ్చితంగా గుర్తింపు కార్డుగా పరిగణించాలని ఇటీవల సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌కు మార్గదర్శకాలు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ముందస్తు సూచనలు ఉన్నప్పటికీ ఎన్నికల అధికారులు ఆధార్‌ను గుర్తింపు కార్డుగా అంగీకరించడానికి నిరాకరిస్తున్నారని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో న్యాయస్థానం ఎన్నికల కమిషన్ చూపిస్తున్న అభ్యంతరాలను తోసిపుచ్చింది. ఆధార్ పౌరసత్వాన్ని నిరూపించలేకపోయినప్పటికీ.. అది ప్రజల గుర్తింపుకు చట్టబద్ధమైన రుజువుగా మిగిలిపోయిందని స్పష్టం చేసింది.

వంతారాకు ఆలయ ఏనుగులు.. అందులో తప్పేం లేదన్న సుప్రీంకోర్టు

కాగా బిహార్ ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఓటరు జాబితాల 'ప్రత్యేక సమగ్ర సవరణ' పేరిట భాజపాతో కలిసి ఓట్ల చోరీకి ప్రయత్నిస్తోందని విపక్ష కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. గత కొన్నేళ్లుగా దేశంలో జరుగుతున్న అన్ని ఎన్నికల్లో ఇదే విధంగా ఓట్ల చోరీ జరిగిందని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇప్పటికే ఈ విషయంలో ఆధారాలను ప్రజలముందుకు తీసుకువచ్చామని..త్వరలో మరిన్ని ఆధారాలతో ఈసీ చేస్తున్న చట్ట వ్యతిరేక చర్యలను బయటపెడతామని హెచ్చరించారు.

## హిందూమతంలో సమానత్వం ఉంటే వేరే మతంలోకి ఎందుకు మారుతారు..?

హిందువుల్లో కొందరు తమ మతాన్ని వదిలి మరో మతంలోకి మారుతుండటంపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. హిందూ మతంలో సమానత్వం ఉంటే మరో మతంలోకి మారడమనేది ఉండదని అన్నారు. సోమవారం బెంగళూరులో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'హిందూ మతంలో సమానత్వం ఉంటే ఎవరైనా ఎందుకు వేరే మతంలోకి మారతారు..?' అని సిద్ధరామయ్య ప్రశ్నించారు. ప్రజలను మతం మారమని ఏ రాజకీయ పార్టీ కోరదని, అయినప్పటికీ మతమార్పిడులు జరుగుతున్నాయని అన్నారు. అది వారి హక్కు అని చెప్పారు. 'హిందూమతంలో సమానత్వమే ఉంటే అంటరానితనం ఇంకా ఎందుకు మిగిలి ఉంది..? అంటరానితనాన్ని మనం సృష్టించామా..? ఇస్లాం, క్రైస్తవం, ఇతర ఏ మతాల్లోనైనా అసమానత్వం ఉండొచ్చు. మేముకానీ బీజేపీకానీ ఎవరినీ మతం మారమని కోరం, ప్రజలే మతం మారుతుంటారు, అది వారి హక్కు కూడా' అని సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు. హిందువులను టార్గెట్ చేస్తూ కర్ణాటక సీఎం చేసిన వ్యాఖ్యలపై విపక్షాలు మండిపడ్డాయి. కులం, మతం పేరుతో ప్రజలను విభజించేందుకు సిద్ధరామయ్య ప్రయత్నిస్తున్నారని అసెంబ్లీలో విపక్ష నేత ఆర్ అశోక్ విమర్శించారు. అసమానత్వంపై ముస్లింలను సిద్ధరామయ్య ప్రశ్నించగలరా..? అని విమర్శించారు. దీనికిముందు బెంగళూరు శివాజీనగర్ మెట్రోస్టేషన్ పేరును సెయింట్ మేరీగా మార్చే ఒక ప్రతిపాదనకు సిద్ధరామయ్య ఆమోదం తెలిపారు. అది కూడా వివాదమైంది. సెయింట్ మేరి బాసిలికా వార్షిక కార్యక్రమంలో పాల్గొన్న సిద్ధరామయ్య.. శివాజీనగర్ మెట్రో స్టేషన్ పేరును సెయింట్ మేరీగా మారుస్తామని ఆర్చిబిషప్ పీటర్ మచడోకు హామీ ఇచ్చారు. అందుకు సంబంధించిన ప్రతిపాదనను కేంద్రానికి పంపుతామని చెప్పారు. దీన్ని బీజేపీ తీవ్రంగా విమర్శించింది. బుజ్జగింపు రాజకీయాల కోసం మరాఠా వీరుడు ఛత్రపతి శివాజీ మహరాజ్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం అవమానిస్తోందని విమర్శించింది.